# వార్తకు స్పందన

## పూడిక తొలగించిన పంచాయతీ



సీతానగరం డిసెంబర్ 28 ప్రభాతవార్త : మండలంలో రఘుదేవపురం పంచాయతీ పరిధిలో రహదారి ప్రక్కనే ఉన్న పూడికను పంచాయతీ అధికారులు తొలగించారు. రైతులు సొంత ఖర్చులతో పూడికతీసిన తీసుకున్న రైతులపై అధికారులు ఒత్తిడి తీసుకొచ్చారు. పూడికను అక్కడినుంచీ రైతులే తొలగించాలని లేనిచో పంచాయతీ కార్యాలయంలో అధికారులకు వివరణ ఇవ్వాలని చెప్పారు. ఈ విషయం వార్త దినపత్రికలో "పూడిక మీరే తీయాలని అధికారులు ఒత్తిడి" పేరుతో ప్రచురించగా అధికారులు స్పందించి పూడికను పంచాయతీ సిబ్బందితో తొలగించారు. కాలువల్లో పూడికను ఇరిగేషన్ అదికారులు తొలగించి సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## చైతన్యంతో మోసాలకు అడ్డుకట్ట

### - వినియోగదారుల దినోత్సవం వక్తలు పిలుపు...



పిఠాపురం,డిసెంబర్ 28, ప్రభాతవార్త : వినియోగదారులు చైతన్యవంతలైతే లావాదేవీల్లోనూ ఇతర విషయాలలోను అవగాహన కలిగి ఉంటే చట్ట ప్రకారం అడ్డుకట్ట వేయచ్చని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా కార్యదర్శి, న్యాయవాది గుదిమెళ్ళ శ్రీభాస్కరాచార్యులు తెలిపారు. బుధవారం మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ ఆర్ బి హెచ్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ సుభాషిని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా కార్యదర్శి, న్యాయవాది గుదిమెళ్ళ శ్రీ భాస్కరాచార్యులు మాట్లాడుతూ వినియోగదారుల చట్టంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వినియోగదారుడుగా ఏలా, ఎవరికి ఫిర్యాదు చేయాలి , ఫిర్యాదులో ఏ ఏ అంశాలు ఉండాలి, ఎంత నష్టపరిహారానికి ఎక్కడ ఫైల్ చేయాలి వంటి అంశాలు పై వివరించారు . అదేవిధంగా వినియోగదారులు చైతన్య వంతులు కావడం ద్వారా వ్యాపారుల మోసాల నుండి తమని తాము రక్షించుకోవచ్చునన్నారు . అనంతరం సీనియర్ న్యాయవాది బి ఏ కె ఈశ్వర్ బాబు మాట్లాడుతూ ఈ చట్టం చాలా అభ్యుదయ కరమైన చట్టమని, సమగ్రమైన చట్టమని తెలిపారు. దోపిడీ వ్యాపారుల మోసాల వల్ల నష్టపోయిన వినియోగదారులకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుందనన్నారు. అనంతరం న్యాయవాది ఉదయ భాస్కర్ మాట్లాడుతూ వినియోగదారుల చట్టం భద్రత హక్కు,సమాచార హక్కు, ఎంపిక హక్కు, ప్రాతినిధ్య హక్కు,నష్ట నివారణ హక్కు, వినియోగదారులకు శిక్షణ హక్కు వంటి హక్కులను చట్టంలో కల్పించబడ్డాయన్నారు. ఈ చట్టం గురించి తెలుసుకొని అక్రమ వ్యాపారుల మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.ఆనంద్ , కామర్స్ లెక్చరర్ అలినా తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దుచేసి ఓపీఎస్ వెంటనే అమలు చేయాలి




శంఖవరం: డిసెంబర్ 28 ప్రభాతవార్త : ఉపాధ్యాయులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఉపాధ్యాయులపట్ల ప వ్యవహరిస్తున్న తీరు మరీ దారుణమని యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి తోట సీతారామయ్య అంటున్నారు. మండలంలోని కత్తిపూడి గ్రామంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు అందరూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి వెంటనే ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు చేయాలంటూ కత్తిపూడి జాతి రహదారిపై నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తోట సీతారామయ్య మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ఓల్డ్ పెన్షన్ స్కీం రద్దు చేయడం వలన ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని సీపీఎస్ రద్దు కోసం నిలబడి తీరుతామని స్పష్టం చేశారు.. రాష్ట్రంలో పాఠశాలల అభివృద్ధికి, ఉపాధ్యాయుల శ్రేయస్సుకీ కంకణం కట్టుకుని ఉందని ముందు భారీ ప్రచారాలు చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం తీరా మూడేళ్ల తర్వాత ఉపాధ్యాయులను పట్టించుకోవడంలేదని . సిసిఎస్ రద్దుకోసం నిలబడతారా, ప్రాణాలు తీసుకుంటారా అనే సందేశాన్ని కిందిస్థాయి ఉద్యోగుల వరకూ ప్రభుత్వమే పంపిందని అన్నారు. ఇంతకంటే ప్రభుత్వం వేరే దారుణమేమీ చేయలేదని ఆరోపించారు. ఎన్నికల హామీలో పెట్టకుండానే రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు సీపీఎస్ రద్దు చేశాయని గుర్తుచేశారు. కాగా, సీపీఎస్ రద్దు చేయకుంటే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవడం తప్పదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ కన్వీనర్ రాంబాబు, యుటిఎఫ్ అధ్యక్షులు చంటిబాబు, ప్రధాన కార్యదర్శి పులి రవికుమార్, గౌరవ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, రామారావు , వెంకటరత్నం అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# తూర్పుగోదావరి, కాకినాడ డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# బిక్కవోలులో....

# కోడి 'డీ' .. అంటే...'డీ'...?

**ఖాకీలకు 'కాసు'లు...'కోస'లు**
**యథేచ్ఛగా పేకాటలు,గుండాటలు**
**బార్లను తలపిస్తున్న దాబాలు**
**పాన్ షాపుల్లో మద్యం, గుట్కాలు**





బిక్కవోలు ప్రభాత వార్త డిసెంబర్ 28 : సంక్రాంతి కో 'డి' ముందే 'కూసింది. గుండాటలలో పందెం రాయుళ్ళు కాయ్ రాజా కాయ్ అంటున్నారు. పాన్ షాపుల్లో మద్యం, గుట్కాలు ధర్శనం ఇస్తున్నాయి. దాబాలు ఏకంగా బార్లను తలపిస్తున్నాయి. ఇదంతా ఎక్కడో కాదు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని బిక్కవోలు మండలంలోనే...కట్టడి చెయ్యాల్సిన ఖాకీలే కాసుల వేటలో పడి దొరికిన కాడికి దోచుకుంటున్నారు. ఇదేమని అడిగితే మా మండలానికి మేమే రాజులం...మేం చేసిందే శాసనం అంటూ చెప్పడంతో ఔరా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. సంక్రాంతి పండగ వచ్చిందంటే చాలు ముందుగా గుర్తుకు వచ్చేది భోగి మంటలు, ముత్యాల ముగ్గులు, డూడూ బసవన్నలు, ఆటలు, హరిదాసు కీర్తనలు, అడ పడుచుల సంబరాలు, బావా మరదళ్ళ సరసాలు. ప్రపంచంలో ఎక్కడెక్కడో నివసిస్తున్నవారు కూడా కుటుంబాలతో సహితం తమ స్వస్థలాలకు రావడం సర్వ సాధారణం. ఇలా వీటన్నింటి మధ్యలో పోటా పోటీగా కోడి పందాలు. చట్ట రీత్యా కోడి పందాలు నిషేధించినా కొన్ని వత్తిడులకు తల ఒగ్గి పోలీసులు మిన్న కుండడం ఏటా జరిగేదే. ఇప్పటికే మండలం లోని గ్రామాల లో విచ్చల విడిగా బెల్ట్ షాపులు నడుస్తూ ఎక్కడి కక్కడ నాటు సారా అమ్మకాలు కొనసాగుతున్నాయి. పాన్ పారగ్,ఖైని వంటివి ప్రతి చోట విచ్చల విడిగా మండలం లో దొరుకుతున్నాయి. పేకాట రాయుళ్ల ఆగడాలకు అడ్డే లేదు.అలాగని గతంలో లా ఫ్రెండ్లీ పోలీస్ అన్నది చెప్పుకోడానికి పరిమితం అయ్యింది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికారుల పని తనం బట్టే ప్రభుత్వానికి మంచి ఫలితాలు ఉంటాయి.

# మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్న భారత దేశ రాష్ట్రపతి

కోరుకొండ డిసెంబర్ 28 (ప్రభాతవార్త)రాష్ట్రపతి ద్రౌపది ముర్మ హైదరాబాద్ నుంచి భద్రాచలం వెళుతూ మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మకి జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర బిసి సంక్షేమ, సమాచార పౌర సంబంధాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి సిహెచ్. ఎస్. వేణుగోపాల కృష్ణ, హోం మంత్రి తానేటి వనిత, జిల్లా కలెక్టర్ కె. మాధవీలత, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్ టి కృష్ణ బాబు, ఇంఛార్జి ఎస్పీ సిహెచ్. సుదీర్ కుమార్ , డి జి ఫైర్స్ ఎన్. సంజయ్, ఏలూరు రేంజ్ డిఐజి జి. పాలరాజు, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ జ్ఞానేశ్వర రావు,విజయనగరం బెటాలియం కామాండెంట్ విక్రమసింగ్ పాటిల్ స్థానిక ప్రజా ప్రతినిధులు సోము వీర్రాజు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మని రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తరపున జిల్లా ఇంచార్జి మంత్రి హోదాలో స్వాగతం పలకడం అరుదైన అవకాశం అని జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లు బోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మంత్రి, ఇతర అధికారులతో కలిసి ఆహ్వానంపలుకామన్నారు. అనంతరం మధురపూడి ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా భద్రాచలం బయలుదేరిన ముర్మకిఘనంగా వీడ్కోలు పలికామన్నారు. భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ వారికి జిల్లా మంత్రి హోదాలో జిల్లా తరపున స్వాగతం పలకడం జరిగిందని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. రాష్ట్రపతి కి జిల్లా మంత్రి గా ఆహ్వానం పలకడం జరిగిందన్నారు .



వాతావరణంఅనుకూలంగా లేని కారణంగా రాష్ట్రపతి పర్యటన ఆలస్యం అయిందని తెలిపారు. అనంతరం రాష్ట్రపతి భద్రాచలం పర్యటన నిమిత్తం ప్రత్యేక హెలికాప్టర్ లో బయలు దేరి వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి మంత్రి సిహెచ్. శ్రీనివాస్ వేణుగోపాల్ కృష్ణ, హోం మంత్రి తానేటి వనిత , అధికారులు తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు.రాష్ట్రపతి వెంట తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్ర పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి సత్యవతి రాథోడ్ లు, ఉన్నారు.

## తొలగించబడిన పించన్లు తక్షణం పునరుద్ధరించాలి ..

కాకినాడ రూరల్, డిసెంబర్ 28,( ప్రభాతవార్త) : రాష్ట్ర వ్యాప్తంగా ఇస్తున్న పెన్షన్లు వివిధ కారణాలతో తొలగించిన వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పెన్షన్లు తక్షణమే పునరుద్ధరించాలని రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం మండల ప్రజా మండల ప్రజా పరిషత్ అధికారి జె. శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుల్ను పేరా బత్తుల రాజశేఖర్, వాసిరెడ్డి ఏసుదాసు, పెంకే బాబా తదితరులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మూడు వేలు ఇస్తామని అధికారంలోకి వచ్చి నేటి వరకూ మూడు వేలు పెంచలేదనీ, ప్రతీ నెల ఒక క్రమ పద్ధతిలో చాలా మంది పెన్షన్లు తొలగిస్తున్నారనీ కొన్ని సంవత్సరాలుగా పెన్షన్లు పొందుతున్న వారికి అనేక కారణాలు చూపించి వైసిపి ప్రభుత్వం పెన్షన్లు తొలగించటం దారుణమని అన్నారు. వివిధ కారణాలు చూపించి తొలగించిన పెన్షన్లు వెంటనే పునరుద్ధరణ చేయాలనీ లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ తరుపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామనీ అన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ముమ్మిడివరం, డిశంబర్ 28, (ప్రభాత వార్త) : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ముమ్మిడివరంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముమ్మిడివరం పోలమ్మచెరువు గట్టు బుద్ధ విహార్‌లో కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని పి.ఉదయభాస్కరవర్మ ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం, దేశాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జంగా గౌతమ్, రెడ్డి నాగేశ్వరరావు, ఏ.సుభాషిణి, గోడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# నాయకులు ప్రజలతో మమేకం కావాలి



ముమ్మిడివరం, డిశంబర్ 28, (ప్రభాత వార్త) : పార్టీ కార్యకర్తలు అంతా ప్రజలతో మమేకం అయి వారి సమస్యలు తెలుసుకుని సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా ప్రజలకు చేరువ కావాలని బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ పేర్కొన్నారు. ముమ్మిడివరంలోని టిటిఆర్ కాపు కళ్యాణ మండపంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రి చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన జిల్లా సమావేశంలో మధుకర్‌జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి బూత్ కమిటీకి సభ్యులను, శక్తి కేంద్ర అధ్యక్షులను నియమింపజేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడం ద్వారా బూత్, గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయవచ్చునన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మానేపల్లి అయ్యాజీవేమా మాట్లాడుతూ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయని, వాటిని సందర్శనకు వచ్చే భక్తులకు ఆర్‌టిసి ద్వారా ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో కొమ్ముల సత్యదుర్గారావు, పాలూరి సత్యానందం, అడబాల సత్యనారాయణ, దూడల శంకరనారాయణ, మోకా వెంకట సుబ్బారావు, పలివెల రాజు, దొరబాబు, చెల్లింగి త్రినాధరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రండి బాబు రండి... సంక్రాంతికి స్పెషల్ ఆఫర్..



అమలాపురం రూరల్ ,డిసెంబర్ 28, (ప్రభాతవార్త): ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కు ధీటుగా బస్సులు నడిపి ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చేందుకు ఏపీఎస్ఆర్టీసీ సంక్రాంతి పండుగలకు ఇప్పటి నుండే రెఢీ అవుతోంది. రండి బాబు రండి... సంక్రాంతికి స్పెషల్ ఆఫర్... ప్రత్యేక రాయితీలు అంటూ ప్రయాణికులకు గేలం వేస్తుంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు వచ్చే ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని ఆర్టీసీ బస్సులు నడిపేందుకు సిద్ధమయ్యారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తే టికెట్ చార్జీలో 10 శాతం రాయితీ అంటూ బంపర్ ఆఫర్ ఇచ్చేస్తున్నారు. సంక్రాంతి పండుగ రోజుల్లో హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడిపేందుకు నిర్ణయం తీసుకున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాద్ కు 130 స్పెషల్ బస్సులు నడుపుతామని ఏపీఎస్ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి ఆర్ వి ఎస్ నాగేశ్వరరావు చెప్పారు. ఇతర ప్రాంతాలకు కూడా 30 ప్రత్యేక బస్సులను నడుపుతామన్నారు. ప్రయాణికుల నుండి సాధారణ చార్జీలు మాత్రమే వసూలు చేస్తామని నాగేశ్వరరావు చెప్పుకొస్తున్నారు. అందువల్ల పండగ రోజుల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లాకు వచ్చే ప్రయాణికులు, మరల ఇక్కడ నుండి ఆయా ప్రాంతాలకు వెళ్లి ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసి రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆదాయానికి సహరించాలని కోరారు.

# కార్పొరేట్ స్కూల్స్ కి దీటుగా ప్రభుత్వ స్కూల్స్ లో విద్యా బోధన



తుని, డిసెంబర్ 28, ప్రభాతవార్త : ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ కి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులు మెరుగుపరిచి, చక్కని విద్యా బోధన అందించడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తుని మండలం ఎస్. అన్నవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమా నికి మంత్రి దాడిశెట్టి రాజా ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను అందించారు. ఈ సందర్భంగా మంత్రి రాజా మాట్లాడుతూ పేద విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. అందులో భాగంగానే నాడు నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక వసతులతో సుందరంగా తీర్చిదిద్దారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 8వ తరగతి నుండే ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం ద్వారా ఉచితంగా ట్యాబ్ లను అందించడం జరుగుతుందన్నారు. విద్యా విధానంలో ఉన్నత ప్రమాణాలు కలిగిన బైజుస్ వంటి సంస్థ రూపొందించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ట్యాబ్ లలో నిక్షిప్తం చేసి మరి విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ముఖ్యమంత్రి జగన్ ఆశయాలకు అనుగుణంగా ఉన్నత శిఖరాల అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ ఏలూరి సుధా బాలు,ఎంపీపీ బొప్పన రాము, జడ్పిటిసి పోతల రమణ,వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్య నాగేశ్వరరావు,ఎంఈఓ గీతాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. విశాలి, వైసీపీ నేతలు పోలిశెట్టి సోమరాజు, సకురు నాగేందర్ నెహ్రూ, పోతుల లక్ష్మణ్, వంగలపూడి గోవింద బాబు, కీర్తి రాఘవ, ఎంపీటీసీ సభ్యులు కునసం దొరబాబు, వంగలపూడి జమీలు, వంగలపూడి అప్పారావు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం పారదర్శకంగా పాలనే ప్రభుత్వ ధ్యేయం



గండేపల్లి డిసెంబర్ 28 (ప్రభాతవార్త): రైతు సంక్షేమం,అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ పారదర్శకంగా పాలన అందించడమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మార్కెటింగ్ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణీ గోవర్ధన్ రెడ్డి అన్నారు.జెడ్.రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు అధ్యక్షతన జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జనపరెడ్డి సుబ్బారావు అనే బాబు మరో పదహారు మంది డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమముగా భావించి సుమారు 75 శాతం నిధులను వ్యవసాయ రంగానికి కేటాయించడం జరుగుతుందన్నారు. శాఖా పరంగా జగ్గంపేట నియోజకవర్గానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ 50 లక్షల మంది రైతులు ఉండగా నేడు సుమారు 85 శాతం కౌలు రైతులు పంటలు పండిస్తున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.టిడిపి ప్రభుత్వం ప్రకటించిన పథకాలను రైతులకు ఎక్కడ అమలు చేయలేదని జగన్ రెడ్డి అన్ని పథకాలను సాహసోపేతంగా అమలు చేస్తున్నారన్నారు. కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ సమర్థవంతమైన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని నేడు ఎన్నికలు జరిగినా 175 కి 175 సాధించే విధంగా పాలన సాగుతుందన్నారు.కురసాల కన్నబాబు మాట్లాడుతూ వాలంటీర్లు, గృహసారధూలు, కన్వీనర్లు,మండల, జిల్లా రాష్ట్రస్థాయి కమిటీలతో వచ్చే ఎన్నికల్లో 175 కి 175 సాధించడం తధ్యమన్నారు. ఎమ్మెల్యే చంటి బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతిపక్షానికి అవకాశం లేకుండా పారదర్శకంగా పాలన సాగిస్తున్నామని పార్టీ, కులం ,మతం, ప్రాంతం, బేదాలు లేకుండా జగన్ రెడ్డి అందించిన పథకాలే తమ విజయానికి నాంది పలుకుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, రాష్ట్ర పెరికి సంఘం చైర్మన్ గంగాభవాని, చలగళ్ళ దొరబాబు,తోట రవి,అత్తులూరి నాగబాబు,పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు,ఒమ్మి బిందుమాధవి రఘురామ్, ఎంపిటిసి లు, సర్పంచ్ లు,, డైరెక్టర్ లు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనవరి 12న పవర్ లిఫ్టింగ్ పోటీలు

అమలాపురం,డిసెంబర్28,ప్రభాతవార్త : హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ము నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎనుముల కృష్ణ పద్మరాజు అధ్యక్షతన జరిగింది.పోటీల నిమిత్తం ఏర్పాటు చేసిన సమావేశంలో సెక్రెటరీ వంటెద్దు వెంకన్న నాయుడు మాట్లాడుతూ పవర్ లిఫ్టింగ్ పోటీలను స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వచ్చే జనవరి 12వ తేదీన హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ అమలాపురం నందు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పవర్ లిఫ్టింగ్ పోటీలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ మరియు హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ , సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల ద్వారా పవర్ లిఫ్టింగ్ క్రీడను ప్రోత్సహించాలని ఉద్దేశంతో చేస్తున్నామని తెలిపారు. ఈ పోటీలకు అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ జిల్లా మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. మెన్ నిభాగంలో 59, 66, 74, 83, 93, 105 మరియు 105ం కేజీస్ విభాగంలోను ,ఉమెన్ విభాగం ఒక్క కేటగిరీ లోనే ఉంటుందన్నారు.మాస్టర్స్ విభాగంలో 74 కేజీస్ లోపు మరియు 74 కేజీస్ గాఈ పోటీలుపైన తెలిపిన విభాగాల్లో జరుగుతాయన్నారు.గెలుపొందిన క్రీడాకారులకు మెమెంటో,మెడల్, మెరిట్ సర్టిఫికెట్ మరియు నగదు పుష్కారములు కూడా అందిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు, దొమ్మేటి వెంకటరమణ, నార్ని శీను,గారపాటి చంద్రశేఖర్, చీకరుమల్లి కిరణ్ కుమార్, మారే వీరేంద్ర, నగబేరి కృష్ణమూర్తి, ముంగర ప్రసాదు, ఎస్‌ఎంకే రెడ్డి, ఆకుల శివ, మట్టపర్తి సముద్రం, గంగుమళ్ల దొరబాబు, మరియు జిమ్ సభ్యులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు పాలనకు చమర గీతం పాడాలి.. డొక్కా నాథ్ బాబు



అంబాజీపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త : రాష్ట్రంలో మూడున్నరేళ్లుగా కక్ష సాధింపు పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి చమర గీతం పాడాలని, 151 మంది వైసిపి ఎమ్మెల్యేలను గెలిపించిన రాష్ట్ర ప్రజలను ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు వైసిపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడుతూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన "ఇదేం కర్మ-మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని మండలంలోని చిరుతపూడి, కె. పెదపూడి,ముక్కామల గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ గత ప్రభుత్వ టీడీపీ పాలనకు, ప్రస్తుత ప్రభుత్వ వైసిపి పాలనకు వ్యత్యాసంను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిరుతపూడి, పుల్లేటికుర్రు, మాచవరం యూనిట్ల క్లస్టర్ ఇన్చార్జిలు గణపతి వీర రాఘవులు, దాసరి వీర వెంకట సత్యనారాయణ, నాగాబత్తుల వెంకట సుబ్బారావులు సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్ష,కార్యదర్శులు దంతులూరి శ్రీనురాజు,గుడాల ఫణి, యడ్లపల్లి తుక్కయ్య, బొంతు పెదబాబు, దువ్వూరు సురేష్, నవుడూరు బాచి, రవణం రాము, ఖండవిల్లి ప్రసాద్, మంద రాజేష్ చిక్కం పళ్ళంరాజు, మోకా శ్రీనివాసరావు, దాసరి వీరబాబు, లూటుకుర్తి శ్రీను, దొమ్మేటి శ్యామ్, అయ్యగారి సూరిబాబు, సరేళ్ల వెంకటేశ్వర్లు, నేదునూరి రాజ్ కుమార్, రంపం వీరభద్రరావు, వార శ్రీనుబాబు, ఉందుర్తి పరంజ్యోతి, ఖండవిల్లి అర్జున్

# ఆదిత్య ఫార్మసీ కళాశాలకు నాక్-ఎ గుర్తింపు



గండేపల్లి డిసెంబర్ 28 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య క్యాంపస్ నందు గల ఆదిత్య ఫార్మసీ కళాశాలకు (నాక్ - ఎ)గుర్తింపు లభించినట్లు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ వారు కళాశాలలో గల ల్యాబ్,లైబ్రరీ,ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది మౌలిక సదుపాయాలు తదితర అంశాలను పరీక్షించిన త్రిసభ్య బృందం సిఫారసు మేరకు తమ ఆదిత్య ఫార్మసీ కళాశాలకు (నాక్ - ఎ)గుర్తింపు లభించినట్లు సతీష్ రెడ్డి తెలిపారు. భారతదేశంలోని విద్యాసంస్థల,యూనివర్సిటీ ల యొక్క క్వాలిటీ స్టేటస్,కరిక్యులం,టీచింగ్,లెర్నింగ్, ప్రాసెస్,ఫ్యాకల్టీ రీసర్చ్ కళాశాల మౌలిక వసతుల ఆర్థిక వనరులు తదితర అంశాలను ప్రాధాన్యతా క్రమంలో ప్రమాణాలుగా తీసుకొని ఈ గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని అయన తెలిపారు. తమ కళాశాలకు 3.06/4.0 తో గుర్తింపు రావడం ఆనందదాయకం అని అందుకు కృషిచేసిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్ డా. ఎమ్.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్స్ డా.డి. సతీష్ కుమార్, డా. కె.రవిశంకర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

Ref. : I5/(PNF)/1/2022, dt : 27.12.2022

O/o Collectorate, Kakinada, Kakinada Dist.

Form No-VII
[Under Section 19 (1) read with Sub Rule (1) of Rule 25 of the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation & Resettlement Act, 2013 (Act 30 of 2013)]

**DECLARATION**

Whereas it appears to the District Collector, Kakinada District that a total extent of Ac.13.05 cts of land is required in the Kodada H/o Thondangi village & Mandal, Kakinada District is needed for a public purpose to wit for acquisition of land for construction of Railway line, the District Collector, Kakinada District having been satisfied that the land / lands specified in the schedule below has / have to be acquired for public purpose, after having had the objections of the persons interested and after due enquiry as provided U/s 15 of the act 30/2013 and that the requiring body has deposited the amount in full towards the cost of acquisition of the lands, the following declaration is made U/s 19 (1) of the Act, 30/2013 (Central Act 30/2013).

**DECLARATION**

Under section 19 (1) of the Act 30/2013 (Central Act 30/2013), the District Collector, Kakinada District, hereby, declares that the land / lands specified in the Schedule below and measuring Ac 13.05 cts be the same a little more or less, is / are needed for a public purpose, to wit for acquisition of land formation of railway line.

**SCHEDULE**

Mandal: Thondangi — Village: Kodada H/o Thondangi

| Sl. No. | Survey No. | Total extent Ac.Cts. | Extent under Acquisition Ac. Cts. | Classification | Name of the Pattadar / Enjoyer | Boundaries: North | East | South | West | Details of Trees, Structures etc., if any |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | | | 8 |
| 1 | 218/1C1 | 1.61 | 1.61 | Dry | Kalina China Appaarao, Kalina Nookaraju | 221 | 218/2A | Kona Forest | 218/1c2 | |
| 2 | 218/2A | 0.99 | 0.99 | Dry | Tatiparthi Peda Apparao, Tatiparthi China Apparao, Medisetti Subbarao | 221 | 218/2B | 218/2B | 218/1C | |
| 3 | 218/3A | 0.16 | 0.16 | Dry | Dulam Apparao | 221 | 218/3B | 218/3B | 218/2A | |
| 4 | 226/1B | 0.59 | 0.59 | Dry | Merugu Damayanthi | 227 | 226/1C | 221 | 226/1A | |
| 5 | 226/2B | 0.01 | 0.01 | Dry | Merugu Damayanthi | 227 | 226/2A | 226/1C | 226/1B | |
| 6 | 229/1A | 1.01 | 1.01 | Wet | Nagalla Akkamma | 223 | 229/1B | 227 | 235 | |
| 7 | 232/2 | 0.77 | 0.77 | Wet | Anguluri Kndababu Ambujalapu Chinna Baburao Gudala Ammaji Dadala Chinnsammulu Peketi Bujjiyya | 466 | 232/3 | 233 | 233/1 | |
| 8 | 233/2 | 4.79 | 4.79 | Wet | Anguluri Chinna Apparao, Nelaparthi Ruthu, Ambujalapu Trimurthulu, Kakara Mariyamma, Tatiparthi Apparao, Nagalla Nagaraju, Tatiparthi Kamaraju, Anguluri Seshamma, Kadari Bujjibabu Tatiparthi Chittamma Kukka Lovalakshmi, Dulam Satyanarayana, Somaruwthu Siva Surya Kasirao, Bathina Annapurna, Nagalla Peda Apparao, Vipparthi Ramana, Tatiparthi Subbarao, Tatiparthi Padmaja, Dimili Ashirwadam, Peketi Dhanalakshmi, Nemala Veerayamma, Kundati Siva Gangarao, Alugolu Lovaratnam, Vippathi Satyanarayana | 232 | 233/3 | 234, 229 | 233/1 | |
| 9 | 234/1 A | 0.10 | 0.10 | Dry | Anguluri Seshamma | 233 | 233 | 234/202 | 234/102A1 | |
| 10 | 234/2A2 | 0.11 | 0.11 | Grama Kantham | Gudala Chandrarao Anguluri Pamparaju Gudala Apparao Anguluri Mariyamma Gudala Nagulamma Gudala Nagaratnam | 233 | 233 | 234/202 | 234/102A1 | |
| 11 | 235/3C1 | 0.49 | 0.49 | Wet | Vasupalli Lakshmanarao, Chakka Ganiyyamma, Mallipalli Vijaya, Cherukuri Kasi Visweswararao, Jyothula Subbarao | 235/2A | 229 | 225 | 225/3C2 | |
| 12 | 466/1B | 0.40 | 0.40 | Wet | Kukka Achiyyamma, Kukka Baburao Ane Durgayya, Nemala Apparao | Sangala Chandra | 416/1C | 466/2B | 466/1A | |
| 13 | 466/2B | 0.34 | 0.34 | Wet | Gudala vari land | 466/1B | 466/2C | 466/3B | 466/2A | |
| 14 | 466/3B | 0.28 | 0.28 | Wet | Ambujalapu Varalaxmi Yenamala Durga | 466/2B | 466/3C | 466/4B | 466/3A | |
| 15 | 466/4B | 0.28 | 0.28 | Wet | Nemala Apparao | 466/3B | 466/4C | 466/5B | 466/4A | |
| 16 | 466/5B | 0.15 | 0.15 | Wet | Sivakoti Suseela, Anguluri Satyavathi | 466/4B | 466/5C | 466/6B | 466/5A | |
| 17 | 466/6B | 0.33 | 0.33 | Wet | Mukkudipalli Anand | 466/5B | 466/6C | 466/7B | 466/6A | |
| 18 | 466/7B | 0.27 | 0.27 | Wet | Bathina Guruvulu, Anguluri Vaari Land | 466/6A | 466/7C | 466/7A | 466/8B | |
| 19 | 466/8B | 0.19 | 0.19 | Wet | Anguluri Pamparaju | 466/7B | 466/8C | 466/9B | 466/8A | |
| 20 | 466/9B | 0.18 | 0.18 | Wet | Dulam Chilakamma, Peethala Jyothi | 466/8B | 466/9C | 233 | 466/9A | |
| Total | | | 13.05 | | | | | | | |

Sd/- Dr. Kritika Shukla, I.A.S.,
Collector & District Magistrate,
Kakinada District, Kakinada

# అనుమతులు అక్కడ... దిగుమతులు ఇక్కడ

కాట్రేనికోన డిశెంబర్28(ప్రభాతవార్త) గోదావరి ఇసుక అమ్మకాల్లో మాయాజాలం చోటుచేసుకుంది. కాట్రేనికోన మండలంలో నడవపల్లి పంచాయతీ పరిధిలోని నిమ్మగొంది రేవు లో మాత్రమే ఇసుక దిగుమతి ,ఎగుమతులకు జైప్రకాష్ సంస్థ అనుమతులు పొందింది.గతకొంతకాలంగా ఇక్కడ లావాదేవీలు నడుస్తున్నాయి. అయితే బుధవారం పల్లంకుర్రు రేవులో ఇసుక ఎగుమతి ,దిగుమతులు జరగడంతో విషయం తెలుసుకున్న తహశీల్దార్ బి మృత్యుంజయరావు సంఘటన స్థలానికి చేరుకుని సిబ్బందిని నిలదీశారు అనుమతి లేకుండా ఇక్కడ ఏ విధంగా ఇసుక అమ్మకాలు చేస్తున్నారని ప్రశ్నించారు వెంటనే అమ్మకాలు ఆపివేయాలని అనుమతి ఉన్నచోటే నిర్వహించాలని ఇబ్బందికి సూచించారు ప్రస్తుతం మురమళ్ళ పల్లంకురు ఏటి గట్టు నిర్మాణ పనులు జరుగుతున్నందున ర్యాంపు సక్రమంగా లేకపోవడంతో ఇక్కడ కార్యకలాపాలు



నిర్వహించుకుంటున్నామని సిబ్బంది చెప్పారు కారణాలు ఏమైనా అనుమతి ఉన్నచోట మాత్రమే ఇసుక తీయాలని తాసిల్దార్ కరాకండిగా చెప్పడంతో రేపటినుండి చేయమని సిబ్బంది తెలిపినట్లు తెలిసింది

# నాణ్యమైన విద్యాబోధన చేయండి...

అమలాపురం రూరల్ , డిసెంబర్ 28, (ప్రభాతవార్త): నాడు-నేడు పథకం ద్వారా అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించింది...ఈ విషయాన్ని ఉపాధ్యాయులంతా గుర్తించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని అమలాపురం జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్ కోరారు. అమలాపురం రూరల్ మండలం ఏ వేమవరం, జనుపల్లి గ్రామాల్లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించారు. నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల్లో చేపట్టిన పనులపై ఆరా తీశారు. తరగతి గదుల్లో విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల విద్యా బోధన పై కూడా క్షుణంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ శ్రీహరి రామ్ గోపాల్ మాట్లాడుతూ విద్యా అభివృద్ధికి జగన్ సర్కార్ పెద్ద పీట వేసిందన్నారు. గత ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని వివరించారు. పాఠశాలలను ఎంతో సుందరంగా నిర్మించడమే కాకుండా ఆ పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్న ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని కొనియాడారు. అందువల్ల ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో



విద్యా బోధన చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిల్లోనే ఉందని, అందుకు తగ్గట్టుగా ఉత్తమ విద్యా బోధన ఉండాలన్నారు. అనంతరం ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్ లను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు రావూరి వెంకటలక్ష్మి, గోకరకొండ శ్రీనివాసరావు (వాసు), ఎంపీటీసీ లింగోలు సత్యవతి, రావూరి భాస్కరరావు, రావూరి వెంకట రామారావు, జంగా సత్యనారాయణ, వాకపల్లి గోపి, లింగోలు వెంకట గంగా ధర నెహ్రూ, పెట్ట సత్తిబాబు, కార్యదర్శి కె ఎస్ వి దుర్గారావు, పణి తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్, ఆర్ అండ్ బీ స్థలాలు కబ్జాకు గురయ్యాయి

గోకవరం డిసెంబర్ 28 ప్రభాత. వార్త : గోకవరం పంచాయితీలో ఇరిగేషన్, ఆర్ అండ్ బీ శాఖలకు సంబంధించిన స్థలాలు కబ్జాకు గురి అయ్యాయని, సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని పంచాయితీ సెక్రటరీ టంకాల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. గోకవరం పంచాయితీ స్థలాలు ఎక్కడ ఆక్రమణకు గురి కాలేదని, అలా ఎక్కడైనా కబ్జా జరిగితే ఫిర్యాదు చేయాలని అన్నారు. కబ్జాలకు సంబంధించిన విషయాలు గురించి చెప్పారు. గోకవరం నుండి కొత్తపల్లి వెళ్లే రోడ్డులో పంటబోదె, ఆర్ అండ్ బీ రోడ్డు కబ్జాకు గురవ్వడం వాస్తవం అన్నారు. వెళ్లి పరిశీలించామని ఇరిగేషన్, ఆర్ అండ్ బీ శాఖ అధికారులకు ప్రత్యేకంగా లెటర్స్ రాశామని చెప్పారు. ఆ ఆక్రమణ రెండు శాఖల పరిధిలోకి వస్తుందని, పంచాయితీకి సంబంధం లేదన్నారు. ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గోకవరం నుండి కోరుకొండ వెళ్లే రోడ్డులో పొలాల్లో మట్టి వేస్తున్నారని, వీటికి అనుమతులు ఖచ్చితంగా ఉండాలని, ఆ అనుమతులు రెవెన్యూ అధికారులు ఇస్తారని అన్నారు. ఇందులో కూడా పంచాయతీ కి సంబంధం లేదన్నారు. పొలాల్లో ఎవరైనా మట్టి తొలితే రెవిన్యూ శాఖ ద్వారా అనుమతులు తెచ్చుకోవాలని చెప్పారు. గోకవరం



పంచాయితిలో 20 లే అవుట్లు ఉన్నాయని, ఇందులో 11 లే అవుట్లకు అనుమతులు లేవని, 9 లే అవుట్లకు మాత్రమే అనుమతులు ఉన్నట్లు చెప్పారు. ఇవి కూడా గోకవరం నుండి కొత్తపల్లి వెళ్లే రోడ్డులోను, గోకవరం నుండి కోరుకొండ వెళ్లే రోడ్డులోను ఉన్నట్లు చెప్పారు. కాలువలు ఆక్రమణ ఇరిగేషన్ అధికారులకు, రోడ్లు కబ్జా ఆర్ అండ్ బీ అధికారులకు, పొలాల్లో మట్టి తొలడం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు..

# సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు - చందన

కడియం, డిసెంబర్ 28( ప్రభాతవార్త): కడియం మండలం వేమగిరి గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాజమండ్రి రూరల్ కోఆర్డనేటర్ చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా చందన నాగేశ్వర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ఎక్కడైనా ఏ కారణం చేతనైనా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందచేయాలన్న లక్ష్యంతో మన ప్రియతమ ముఖ్య మంత్రి వై.యస్ జగన్మోహన రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా గడపగడపకు మన ప్రభుత్వం అనే నినాదంతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. స్థానికంగా నెలకొన్న డ్రైనేజీ, వీధి దీపాలు మరియు రోడ్లు సమస్యలు గురించి చందన దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వార ప్రాధాన్యత వరంగా సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించడం జరుగుతుందని, పంచాయతీ అధికారులతో వీధి దీపాలు



మరమత్తులు చేపటి, డ్రైనేజీలలో గల సిల్టును తొలగించాలని, రోడ్లకు నివేదికలు రూపొందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో చిలకూరి రామకృష్ణ, బైవరపు నాగేశ్వరరావు, బైవరపు మని, కరణం సాయి, జాఫర్, కేబుల్ నాని, కేబుల్ సాయి తదితరులు పాల్గొన్నారు

# దొంతికుర్రు లో ఇదేం ఖర్మ

కాట్రేనికోన డిశెంబర్28(ప్రభాతవార్త) దొంతికుర్రులో ఈ రోజు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాట్రేనికోన మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ 1 నడింపల్లి సుబ్బరాజు, రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ క్లస్టర్ 2 ఇంచార్జ్ ఇసుకపట్ల వెంకటేశ్వరరావు,కాట్రేనికోన మండల నాయకులు పల్లంకుర్రు యూనిట్ ఇంచార్జ్ వెంట్రు సుధీర్, జిల్లా శెట్టిబలిజ సాధికార కమిటీ డైరెక్టర్ విత్తనాల వెంకటరమణ, మాజీ డీ. సీ, కందికుప్ప యూనిట్ ఇంచార్జ్ ఆకాశం శ్రీనివాస్, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కాశి నరేష్ బాబు, దొంతికుర్రు గ్రామకమిటీ అధ్యక్షులు యనమదల వెంకటరమణ, గెద్దనపల్లి యూనిట్ ఇంచార్జ్ గోడి వెంకట్రావు, కదలి వెంకట సత్యనారాయణ, కదలి నాగరాజు, ఉప్పూడి గ్రామకమిటీ అధ్యక్షులు బండారు యేసు, కాట్రేనికోన గ్రామకమిటీ అధ్యక్షులు వాసంశెట్టి



రాజేశ్వరరావు, కందికుప్ప గ్రామకమిటీ అధ్యక్షులు చేకూరి వాసురాజు, పల్లంకుర్రు 1 యూనిట్ ఇంచార్జ్ కసిరెడ్డి రాజా,జంగా శ్రీనివాసరావు,చెల్లి నడవపల్లి, కొప్పిశెట్టి ప్రసాద్, మణికంఠ రాజు, పెయ్యల రవికుమార్, నక్కా నాగేశ్వరరావు, పచ్చిమాల బాలయ్య, తాడి బుల్లికృష్ణ ,వనసర్లబాబి, చెల్లి సురేష్ ,కోటిపల్లిసత్యనారాయణ, జొన్నాద రాజారావు, గంగుమళ్ళ భద్రరావు ,మొటేపల్లి చిన్నా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి నుండి తెలుగుదేశం పార్టీలోకి భారీ చేరికలు

జగ్గంపేట డిసెంబర్ 28 ప్రభాతవార్త : స్థానిక మర్రి మొక్కవీధికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగిరెడ్డి రమేష్ ఆధ్వర్యంలో సంగిరెడ్డి వెంకటరమణ, కారుముజ్జి రామకృష్ణ, కారుముజ్జి శ్రీనివాస్,కారుముజ్జి శరత్ కుమార్, దానేడి పెద్దకాపు, సంగిరెడ్డి ప్రసాద్, సంగిరెడ్డి శివకుమార్, పత్తి గిల్లి నాగరాజు, పత్తి గిల్లి రవి, చింతా నాగేశ్వరరావు, కూరాకుల వెంకట్రావు, పెద్దారపు నాగబాబు, సిరికి మణికంఠ, మొండి శివరాం మాసారపు శ్రీరామ్, పెద్దారపు శివ తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతించారు. సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకున్న కార్యకర్తకు గుర్తింపు లేదని ప్రజలపై పెనుబారాలుమోపి ప్రజలు కష్టాలు పడడానికి కారణమైందని జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధపడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని రాబోయే రోజులన్నీ తెలుగుదేశానిదేనని మరి ఎంతోమంది వైసీపీని



వీడడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణి బాబు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, కొత్త కొండబాబు, చందక శంకర్, కంది తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# బలభద్రపురం లో ట్యాబ్ ల పంపిణీ చేసిన ఎంపీపీ

బిక్కవోలు ప్రభాత వార్త డిసెంబర్28 : బిక్కవోలు మండలం. బలబద్రపురం గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్లో ఎనిమిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్ లు మండల ఎంపీపీ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఎంపీపీ జ్యోతిర్మయి. సత్తిబాబు చేతుల మీదుగా జరిగింది. ముందుగా అక్కడ ఉన్న గాంధీ విగ్రహం కు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జనగణమన గీతం తో సభ ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పిటిసి. రొంగల పద్మావతి అప్పాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేట్ పాఠశాలల కు దీటుగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచన అని అన్నారు కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ జ్యోతిర్మయి మాట్లాడుతూ పేద పిల్లలందరూ కూడా కార్పొరేట్ స్కూల్ కు దీటుగా చదవాలని కరోన కష్టకాలంలో కూడా అమ్మ ఒడి పథకం ద్వారా పేద విద్యార్థులను అదుకొన్నారని తెలిపారు.. జగనన్న ఈరోజు ప్రతి విద్యార్థి కూడా కార్పొరేట్ స్కూల్ దీటుగా సదుపాయాలు పొందాలని కొన్ని వేల కోట్ల రూపాయల ఖర్చుతో సాంసంగ్



ట్యాబులు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని ట్యాబ్ ఎటువంటి నెట్ బ్యాలెన్స్ లేకుండా పనిచేస్తుంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు దాత శ్రీ పురుషోత్తమ రెడ్డి. గ్రామ సర్పంచ్ బుంగ రామారావు. శాలివాహన కుమ్మర్ల సంఘము నియోజకవర్గ స్థాయి కన్వీనర్ శ్రీ యెల్ల బుచ్చిలింగం జడ్పిటిసి రొంగల అప్పాజీ. వైస్ సర్పంచ్ శ్రీ నల్లమిల్లి వెంకట రెడ్డి,ఎంపీటీసీ చిన్నం వీర రాఘవ రెడ్డి,ద్వారంపూడి సోమేశ్వర రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మనమంతా హిందువులం ధర్మ గంగా బిందువులం ధర్మ జాగరణ సభ్యుడు కామేశ్వరరావు

శంకవరం డిసెంబర్ 28 ప్రభాతవార్త : ఉత్తమమైన హిందూమతమే అన్ని విధాల పరిపూర్ణమైన మతం అని ఆర్ఎస్ఎస్ ప్రత్తిపాడు కండ ధర్మ జాగరణ సభ్యుడు జిలకర చక్ర కామేశ్వరరావు పేర్కొన్నారు శంకవరం మండలంలోని కత్తిపూడి లో గల వేణుమాధవ్ స్వామి ఆలయం వద్ద బుధవారం హిందూ మతం గొప్పదనాన్ని తెలియజేస్తూ మనమంతా హిందువులం ధర్మ గంగా బిందువు లం అంటూ సమరసత సేవ ఫౌండేషన్ అందించిన కరపత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధర్మబద్ధంగా జీవిస్తూ మన ధర్మాన్ని పరిరక్షించుకోవాలని ఆయన పేర్కొన్నారు గురువాయూర్ శ్రీకృష్ణుని సేవించి దీర్ఘవ్యాధులు పోగొట్టుకున్న వారు ఎందరో దర్శనం కోసం వచ్చిన కనకదాసు కు ప్రత్యేకంగా శ్రీకృష్ణుడే కిటికీ వైపు తిరిగి దర్శనం ఇచ్చారని నేటికీ ఊ ఉ డిపి లో శ్రీకృష్ణుడు దర్శనం ఇస్తున్నారని మన దేవతలు మహిమను స్వయంగా గ్రహించి



విశ్వాసంతో ఉండాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వేణుమాధవ్ స్వామి ఆలయ చైర్మన్ కాలింగ్ నూకరాజు జీలకర్ర త్రిమూర్తులు కోలా దుర్గ నల్ల అచ్చు రావు తదితరులు పాల్గొన్నారు

# రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ

ముమ్మిడివరం, డిశంబర్ 28, (ప్రభాత వార్త) : ప్రధాన మంత్రి గరీబ్ యోజన పథకానికి సంబంధించి ఉచిత బియ్యం సక్రమంగా పంపిణీ జరుగుతుందా లేదా అనే విషయంపై అమలాపురం ఆర్డీఓ ఎన్.ఎన్.వి.బి వసంతరాయుడు బుధవారం రేషన్ షాపును తనిఖీ నిర్వహించారు. అనాతవరం గ్రామంలోని 42 రేషన్ షాపును బుధవారం సాయంత్రం ఆర్డీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ షాపులోని బియ్యం నిల్వలను పరిశీలించారు. అక్కడి ఉన్న కార్డుదారులను బియ్యం ఉచితంగా ఇస్తున్నారా లేక డబ్బులు ఏమైనా తీసుకుంటున్నారా అని ప్రశ్నించగా వారు ఉచితంగానే ఇస్తున్నట్లు సమాధానం చెప్పారు. ఆర్డీఓ వెంట ముమ్మిడివరం తహశీల్దార్ యడ్ల రాంబాబు, విఆర్ఓ సత్యనారాయణ ఉన్నారు.



# మాస్టర్ ప్లాన్ అన్ని విధాల అభివృద్ధికి ఉపయోగపడాలి ఎమ్మెల్యే గొల్లపల్లి

యానాం డిసెంబర్ 28,ప్రభాత వార్త :యానాం నియోజకవర్గం యానాం సమగ్రాభివృద్ధికి ప్రస్తుతం రూపొందిస్తున్న మాస్టర్ ప్లాన్ దోహదపడేవిధంగా ఉండాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం వద్ద నున్న కాన్ఫరెన్స్ హాలులో 2041 సంవత్సరం వరకు అమృత్ సబ్ స్కీమ్ ద్వారా యానాం ప్లానింగ్ ఏరియాపై డిడిఎఫ్ కన్సల్టన్సీ రూపొందించిన డ్రాఫ్ట్ నివేదిక పై జరిగిన పవర్పాయింట్ ప్రజంటేషన్కు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యానాం రీజియన్లో వ్యవసాయ ప్రాంతం తగ్గుదల కనిపిస్తుందని ఆమేరకు నివాస ప్రాంతాలు అధికమవుతున్న నేపథ్యంలో రాబోయే ఇరవై ఏళ్లకు వాటికి కావాల్సిన మౌళికసదుపాయాలు తదితరమైనవాటి గూర్చి మాట్లాడారు. డిడిఎఫ్ కన్సల్టెన్సీ అధికారులు మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్లో ప్రస్తుతం మెట్టకూరు తదితర ప్రాంతాల్లో కేవలం నివాసప్రాంతాలకు ప్రాధాన్యత ఉంటుందని ఇండస్ట్రీస్ అన్నీ పందులలంక వెళ్లేవిధంగా రూపొందించినట్లు తెలిపారు. అత్యధికంగా 4.60 మీటర్లవరకు ఎత్తులో



వరదప్రవాహంను లెక్కించి కనకాలపేట నుంచి సావిత్రినగర్ వరకు వరదనియంత్రణా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఆవిధంగా నదీతీరం వెంబడి 30శాతం మాత్రమే నివాసప్రాంతాలకు అనుమతుంటుందని, 70శాతం ఖాళీగా ఉంచాలని సూచించారు. 15 రోజుల్లో పూర్తినివేదికను విడుదల చేస్తామని, 60 రోజుల్లోగా అభ్యంతరాలు తెలుపవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి, డిడిఎఫ్ కన్సల్టెంట్ ఛీఫ్ కుల్దీప్, చీఫ్ టౌన్ ప్లానర్ మహాలింగం, పట్టణ పరిధిలోని న్యాయవాదులు, పారిశ్రామికవేత్తలు, బిల్డర్స్, పిడబ్ల్యుడి, అధికారులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

